క్లుప్తంగా

మోటార్ల మరమ్మతుపై శిక్షణ



మానవపాడు: మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో బుధవారం ఎంపీడీఓ భాస్కర్ ఆధ్వర్యంలో తాగునీటి సరఫరా సహాయకులకు 3వ రోజు సింగిల్, త్రీ ఫేస్ మోటార్లపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల్లో బోరు మోటార్లు రిపేరుకు గురైతే ఆయా గ్రామాల్లో ఉన్న వాటర్‌మెన్లు పరిష్కరించేలా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఏఈ రాఘవేంద్ర, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పచ్చర్లలో వైద్య శిబిరం



రాజోళి: మండలంలోని పచ్చర్ల గ్రామంలో ఆశ్రయం హ్యాండ్ ఆఫ్ హౌస్ సహకారంతో బుధవారం ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. పచ్చర్ల ఎంబీ చర్చి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సుమారు 400 మందికి పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు. బీపీ, షుగర్, కంటి, దంత పరీక్షలు, ఎక్స్‌రేలు తీశారు. అవసరమైన వారికి మందులతో పాటు కంటి అద్దాలను అందించారు. కార్యక్రమంలో పాస్టర్ రత్నం, స్థానిక సంఘ పెద్దలు పాల్గొన్నారు.

2 ఇసుక టిప్పర్ల పట్టివేత



రాజోళి: మండల కేంద్రం శివారులోని తుంగభద్ర నది నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న టిప్పర్‌ను రాజోళి పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేశారు. హెడ్ కానిస్టేబుల్ భాస్కర్ తెలిపిన వివరాల ప్రకారం.. రాజోళికి చెందిన బోయ రాముడు టిప్పర్‌తో ఇసుకను మంగళవారం అర్ధరాత్రి సమయంలో తనగలకు తరలిస్తుండగా.. పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులు పట్టుకున్నారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్ మల్లికార్జున్, ఓనర్ రాముడుపై కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. మండల కేంద్రంలో మరో చోట రెండు ట్రాక్టర్ల ఇసుక డంపును టిప్పర్‌లో ఎత్తుతున్నారని సమాచారం రావడంతో బుధవారం తెల్లవారుజామున పోలీసులు అక్కడకు వెళ్లగా.. ఇసుకను టిప్పర్‌లోకి లోడ్ చేసే కూలీలు పరారయ్యారు. దీంతో అక్కడే ఉన్న ఖాళీ టిప్పర్, ఇసుక డంపులను సీజ్ చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ తెలిపారు. ఖాళీ టిప్పర్ రాజోళికి చెందిన బోయ సూరికి చెందినదిగా తేలిందన్నారు.

అవోపా నూతన కమిటీ ఎన్నిక



మల్దకల్: ఆర్యవైశ్య సంఘం మండల నూతన కమిటీని బుధవారం కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఆర్యవైశ్య సంఘం గద్వాల జిల్లా అధ్యక్షుడు మరిడి శ్రీకాంత్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా నరహరి వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా రామక్రిష్ణ, ట్రెజరర్‌గా నర్సింహయ్య తోపాటు మిగతా కమిటీ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు నాగరాజు, శ్రీనివాసులు, ప్రవీణ్, పద్మజ, గంగాధర్, సత్యమయ్య, కృష్ణయ్య, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శుల..



ధరూరు: పంచాయతీ కార్యదర్శుల మండల నూతన కార్యవర్గాన్ని బుధవారం ధరూరు ఎంపీడీఓ కార్యాలయ మీటింగ్ హాల్‌లో ఎన్నుకున్నారు. సంఘం మండల అధ్యక్షుడిగా మీర్జా హుస్సేన్‌బేగ్, ప్రధాన కార్యదర్శిగా వసంత్‌కుమార్, కోశాధికారిగా గురునాయక్‌లతో పాటు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.



గట్టులో..



రాజోళిలో..



మల్దకల్‌లో..



ధరూర్‌లో..

సరస్వతిదేవిగా అమ్మవారి దర్శనం



ఉండవెల్లిలో..

దేవిశరన్నవరాత్రులను పురస్కరించుకొని బుధవారం జిల్లావ్యాప్తంగా అమ్మవారిని సరస్వతీదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా అమ్మవారి వద్ద తల్లిదండ్రులు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పలువురు భక్తులు విద్యార్థులకు నోట్‌బుక్కులు, పెన్నులు పంపిణీ చేశారు. గద్వాల 26వ వార్డు ఆంజనేయస్వామి ఆలయంలో అమ్మవారిని మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ దర్శించుకున్నారు. ఆలయ ప్రాంగణాల్లో నిర్వాహకులు, దాతలు భక్తులకు అన్నదానం చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



అయిజలో..



శాంతినగర్‌లో అమ్మవారికి కుంకుమార్చన పూజలు నిర్వహిస్తున్న మహిళలు



ఉండవెల్లిలోని అనుసూయమ్మ కాలనీలో..

జీపీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి

గట్టు: గ్రామ పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జమ్మిచెడి కార్తీక్ డిమాండ్ చేశారు. బుధవారం గ్రామ పంచాయతీ వర్కర్ల యూనియన్ ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీఓ రవి కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్తీక్ మాట్లాడుతూ గట్టు మండలంలోని పంచాయతీ కార్మికులకు 5 నుంచి 6 నెలల నుంచి జీతాలు చెల్లించక పోవడంతో వారు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నట్లు తెలిపారు. జీఓ నెంబర్ 60 ప్రకారం కార్మికులకు ప్రతి నెల 5వ తేదీ లోపు జీతాలను అందజేయాలన్నారు. పెండింగ్ జీతాలు చెల్లించేలా అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకుడు హరీశ్‌కుమార్, కార్మికులు నర్సింహులు, యంకన్న, యల్లప్ప, కర్రెప్ప, తిమ్మప్ప, మల్లన్న, ఏసోపు, కోటప్ప తదితరులు పాల్గొన్నారు.



ఎంపీఓకు వినతిపత్రం అందజేస్తున్న కార్మిక నాయకులు

సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలి

గద్వాల అర్బన్: నేటి యువతరం సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడాలని పీడీఎస్‌యూ నడిగడ్డ విద్యార్థి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అకెపోగు రాజు, నాయకుడు మన్యం పిలుపునిచ్చారు. చేగువేరా 56వ వర్ధంతిని పురస్కరించుకొని బుధవారం జిల్లా కేంద్రంలోని గంజిపేటలో చేగువేరా చిత్రపటానికి పూలమాల వేసి, కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేగువేరా సామాన్య కుటుంబంలో జన్మించి పెట్టుబడిదారి, దోపిడీ విధానాలకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలన్నారు. కార్యక్రమంలో నవీన్, చక్రపాణి, ప్రభాకర్, రాజేష్, మహేష్ తదితరులు ఉన్నారు.



చే గువేరా చిత్రపటం వద్ద నివాళులలర్పిస్తున్న నాయకులు

కాన్షీరాం సేవలు ఘనమైనవి

ఎర్రవల్లి: ఇటిక్యాల మండల కేంద్రంలో బుధవారం బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం 18వ వర్ధంతిని నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు రాంబాబు హాజరై కాన్షీరాం చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బహుజనులకు రాజ్యాధికారం సాధించడమే లక్ష్యంగా పనిచేశారని కొనియాడారు. జనాభా దమాషా ప్రకారం బీసీ సామాజిక వర్గాల్లో రిజర్వేషన్ల కోసం మండల సిఫారసు అమలు చేయడానికి ఆయన ఎంతో కృషిచేశారన్నారు. దేశంలో సామాజిక వర్గాలు అంతా ఐకమత్యంగా ఉండి బహుజన రాజ్యాధికారం దిశగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు జేమ్స్, జాన్, కృష్ణయ్య, తిమోతి, శంకర్, తిరుమల్, సూరి, శేఖర్, తదితరులు ఉన్నారు.



కాన్షీరాం చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

అర్హులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఆత్మకూర్: అర్హులైన పేదలందరికీ ఇళ్ల స్థలాలతో పాటు ఇల్లు మంజూరు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం వద్ద లబ్ధిదారులతో కలిసి ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతిపత్రం అందజేశారు. 2008లో అప్పటి ఎమ్మెల్యే స్వర్ణమ్మ సర్వే నంబర్ 288లో 16 ఎకరాల ప్రభుత్వ స్థలంలో 70 గజాల చొప్పున 1,200 మంది లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేసినా.. నేటి వరకు స్థలాలు అప్పగించలేదని అసహనం వ్యక్తం చేశారు. లబ్ధిదారులకు వెంటనే పొజిషన్ చూపి, ఇళ్లు కట్టుకునేందుకు సాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు రాజు, జీఎస్ గోపి, భారతీయుడు, రాములు, సామేలు, వెంకటేష్, కృష్ణయ్య, లబ్ధిదారులు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి



కేటీదొడ్డి: బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యమని బీజేపీ జిల్లా నాయకుడు బల్గెర శివారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని పాగుంటలో బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ దేశ ప్రజల అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్నారన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటేలా పార్టీ శ్రేణులు కష్టపడి పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు దేవదాసు నాయుడు, కిష్టన్న, మండల అధ్యక్షుడు హన్మిరెడ్డి, శ్రీపాదరెడ్డి, కృష్ణకాంత్, తదితరులు ఉన్నారు.

సైబర్ నేరగాళ్లతో అప్రమత్తం

ఉండవెల్లి: సైబర్ నేరగాళ్లతో అప్రమత్తంగా ఉండాలని బొంకూరు గ్రామంలో పోలీసులు కళా బృందం ఆధ్వర్యంలో బుధవారం ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సైబర్ నేరగాళ్లతో కలిగే ఇబ్బందుల గురించి కళాకారులు ఆటపాటలతో వివరించారు.

క్రీడాకారులు నిరంతరం సాధన చేయాలి

అయిజ: క్రీడాకారులు ఉన్నతంగా రాణించాలంటే నిరంతరం సాధన చేయాలని బీఆర్ఎస్ నాయకుడు సంకాపురం రాముడు అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొని బుధవారం మండలంలోని బింగుదొడ్డిలో గ్రామస్తులు క్రికెట్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాముడు బ్యాటింగ్ చేసి క్రీడలను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీడల వలన శారీరకంగా, మానసికంగా ధృడంగా ఉంటారన్నారు.

తీవ్ర జ్వరంతో మహిళ మృతి

మల్దకల్: అనారోగ్యం, తీవ్ర జ్వరంతో ఓ మహిళ మృతి చెందిన ఘటన మండలంలోని సద్దలోనిపల్లిలో బుధవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్దకల్ గ్రామానికి చెందిన కుమ్మరి సుజాతకు(22) సద్దలోనిపల్లికి చెందిన రామక్రిష్ణతో మూడేళ్ల క్రితం వివాహం జరిపించారు. రోజులాగే మంగళవారం పొలం పనులకు వెళ్లి ఇంటికి వచ్చిన సుజాత కుటుంబ సభ్యులతో కలిసి నిద్రించింది. మధ్యరాత్రి జ్వరం తీవ్రంగా రావడంతో కుటుంబ సభ్యులు ఆమెను గద్వాల ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతురాలికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మృతురాలి తల్లి ఫిర్యా దు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నందికర్ తెలిపారు.

విద్యార్థినికి అభినందనలు

మల్దకల్: మండల కేంద్రానికి చెందిన రాజారత్నం కుమార్తె ప్రవళిక ఎంబీబీఎస్ సీటు సాధించడంతో మండల కాంగ్రెస్ నాయకులు కృష్ణారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మద్దిలేటి, రవి విద్యార్థినీ శాలువాతో సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి కష్టపడి సీటు సాధించడంతో పాటు భవిష్యత్‌లో డాక్టర్‌గా రాణించి పేదలకు సేవ చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో లక్ష్మీనారాయణ, తిమ్మప్ప, లక్ష్మణ్, కిష్టన్న, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



బాధితులకు మెరుగైన వైద్యం అందించాలి

గద్వాల క్రైం: ప్రమాదవశాత్తు వాహనం టైర్ పగిలి ప్రమాదానికి గురైన క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి సిబ్బందికి సూచించారు. గద్వాల మండలం చేనుగోనిపల్లి గ్రామస్తులు బుధవారం ఉదయం వనపర్తి జిల్లా కేంద్రంలోని బంధువుల శుభకార్యానికి బొలెరో గూడ్స్ వాహనంలో వెళ్లారు. శుభకార్యం అనంతరం సాయంత్రం స్వగ్రామానికి అదే వాహనంలో తిరిగి వస్తుండగా.. పెబ్బేర్ సమీపంలో వాహనం టైర్ పగిలి ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు కాగా వారిని చికిత్స నిమిత్తం 108లో జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బాధితులను పరామర్శించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాల్సిందిగా వైద్యులను కోరారు.



బాధితులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కృష్ణమో

బాల్య వివాహాల నిర్మూలనే లక్ష్యం

గద్వాల రూరల్: 18ఏళ్లు నిండని అమ్మాయిలకు వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ సురేష్ అన్నారు. బుధవారం గద్వాల మండలంలోని కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ.. బాల్య వివాహాల నిర్మూలనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్య, వైద్యం, చట్టపరమైన హక్కులు, రక్షణ, హింస, బాల్య వివాహాలు తదితర అంశాలను వివరించారు. బాల రక్షక్ భవన్ ద్వారా పిల్లలకు అవసరమైన సేవలను అందిస్తున్నామని, ఏదైనా గ్రామంలో బాల్య వివాహం జరుగుతున్నట్లు తెలిస్తే 100, 1098 కి కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో చైల్డ్‌లైన్ సిబ్బంది నవీన్, అంగన్‌వాడీ టీచర్ రేణుక, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

ధరూరు: బాల, బాలికలకు పెళ్లీడు వచ్చిన తర్వాతే వివాహాలు చేయాలని, బాల్య వివాహాలు చేయడం వల్ల అనేక అనర్థాలు తలెత్తుతాయని మెడికల్ ఆఫీసర్ రవికుమార్ అన్నారు. బుధవారం మండలంలోని చింతరేవులలో అంగన్‌వాడీ సెంటర్ వద్ద బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ, సెల్‌ఫోన్ల అతి వినియోగం వల్ల కలిగే అనర్థాలు, శారీరక ఎదుగుదలలో మార్పులు, వ్యక్తిగత పరిశుభ్రత తదితర అంశాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. చిన్నారుల చేత ఎవరైన బలవంతంగా పనులు చేయిస్తే వెంటనే 1098కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. కార్యక్రమంలో డీహెచ్‌ఈడబ్ల్యూ ఉమెన్ హబ్ సరోజ, చిట్టెమ్మ, అంగన్‌వాడీ టీచర్, ఆశావర్కర్ పాల్గొన్నారు.



చింతరేవులలో అవగాహన కల్పిస్తున్న మెడికల్ ఆఫీసర్ రవికుమార్



గద్వాల మండలంలోని కొత్తపల్లిలో..

వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించాలి

పాన్‌గల్: చిన్నారుల వ్యాధి నిరోధక టీకాలపై వారి తల్లిదండ్రులను చైతన్యం చేస్తూ సకాలంలో వేయించేలా చూడాలని పీహెచ్‌సీ డాక్టర్ చంద్రశేఖర్ సిబ్బందికి సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ఆరోగ్య ఉప కేంద్రాన్ని ఆయన సందర్శించి చిన్నారులకు వ్యాధి నిరోధక టీకాలు, గర్భిణులకు టీటీ వ్యాక్సిన్‌పై ఆయన ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నారులకు బీసీజీ, పోలియో నివారణకు, కామెర్లు, కోరింత దగ్గు, ధనుర్వాతం, నిమోనియా, తట్టు, రెబెల్లా వ్యాధి, అంధత్వ నివారణకు అవసరమగు టీకాలు, విటమిన్ ద్రావణాలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆరోగ్య ఉప కేంద్రాలల్లో అందుబాటులో ఉంటాయన్నారు. ప్రతి చిన్నారికి వ్యాధి నిరోధక టీకాలు సకాలంలో వేయించి భవిష్యత్తులో వచ్చే అంటు వ్యాధుల నుంచి కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ డాక్టర్ తార శశాంక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



టీకాలను పరిశీలిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్

వరిలో యాజమాన్య పద్ధతులు పాటించాలి



వరి పంటను పరిశీలిస్తున్న ఏఓ డాకేశ్వర్‌గౌడ్

వీపనగండ్ల: వరి పంటలో అధిక దిగుబడులు సాధించాలంటే యాజమాన్య పద్ధతులు అవలంభించాలని మండల వ్యవసాయ అధికారి డాకేశ్వర్‌గౌడ్ అన్నారు. బుధవారం వల్లాభాపురం శివారులో రైతులు సాగు చేసిన పంట పొలాలను ఆయన సందర్శించారు. ఆకుముడుత పురుగు, శిడిదోమ వరిపంటను పాడు చేసే పరిస్థితులు నెలకొన్నాయని, వాటి నివారణ కోసం వ్యవసాయ అధికారులను సంప్రదించాలని ఆయన సూచించారు. శాస్త్రీయ పద్ధతులు అవలంభిస్తే అధిక దిగుబడులు పొందొచ్చన్నారు. కార్యక్రమంలో ఏఈఓ విజయ్‌గౌడ్, రైతులు గట్టయ్య, రాంబాబు, సత్తయ్య, గంగుల మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

పాన్‌గల్: వీపనగండ్ల మండల కేంద్రంలో వచ్చే నెల 9, 10వ తేదీల్లో జరిగే జిల్లా మహాసభలను జయప్రదం చేసేందుకు ప్రతి కార్యకర్త, నాయకుడు ఐకమత్యంతో పనిచేయాలని సీపీఎం మండల కార్యదర్శి బాల్యానాయక్ అన్నారు. బుధవారం మండలంలోని రేమద్దులలో మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బాల్యానాయక్ మాట్లాడుతూ.. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ముద్రించిన కరపత్రాలను ఇంటింటికి పంపిణీ చేయాలని, దీంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై వివరాలు సేకరించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రతి కార్యకర్త ఉద్యమిస్తూ పార్టీని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈనెల 24వ తేదీన పాన్‌గల్ మండల మహాసభలను నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై మహాసభలో అన్ని అంశాలపై చర్చించి పోరాటాలపై కార్యచరణను సిద్ధం చేస్తామని తెలిపారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్, జిల్లా కార్యవర్గ సభ్యులు బాల్‌రెడ్డి, మండల నాయకులు వెంకటయ్య, వేణుగోపాల్, ఆంజనేయులు, భగత్, జంబులయ్య, వెంకటయ్య, గ్రామాల శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి



క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న నాయకులు

ఖిల్లాఘనపురం: విద్యార్థులు చదువుతో పాటుగా క్రీడల్లోనూ రాణించాలని బీజేపీ జిల్లా పంచాయతీరాజ్ సెల్ అధ్యక్షుడు విక్రం, బీజేపీ సీనియర్ నాయకులు అనుజ్ఞారెడ్డి, భాస్కర్‌శెట్టి అన్నారు. బుధవారం మండలంలోని వెంకటాంపల్లిలో సుష్మాస్వరాజ్ స్మారక మండల స్థాయి క్రికెట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వారు సుష్మాస్వరాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగించడంతో పాటుగా శారీరక ధృడత్వం కలిగిస్తాయన్నారు. నిర్వాహకులు గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 16 జట్లు పోటీలకు హాజరైనట్లు తెలిపారు.

సీసీ వేశారు.. క్యూరింగ్ మరిచారు

అమరచింత: పట్టణంలోని శ్రీ జములేశ్వరి మాత ఆలయం నుంచి 300 మీటర్ల మేర నిర్మించిన సీసీ రహదారికి క్యూరింగ్ చేయడం విస్మరిస్తున్నారు. మూడు రోజుల కిందట రూ.15 లక్షలతో నిర్మించిన సీసీ రహదారిని నాణ్యత ప్రమాణాలకు పాటించని కాంట్రాక్టర్ కనీసం క్యూరింగ్ సైతం చేయకపోవడంతో రహదారి త్వరగా పాడైపోతుందని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి క్యూరింగ్ చేపట్టాలని కోరుతున్నారు.

